మినీ ట్యాంక్ బండ్‌పై మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

మల్కాజిగిరి, జూన్ 23 : సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్‌పై మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని బీసీ సంఘాల నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జేఏసీ వెంకన్న కోరారు. సోమవారం మల్కాజిగిరిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీసీ నాయకులు నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జేఏసీ వెంకన్న మాట్లాడుతూ మల్కాజిగిరికి తలమానిక మైన సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్‌పై మహనీయులైన జ్యోతి బాపూలే, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, గద్దర్ వంటి నాయకుల విగ్రహాలను ప్రతిష్టించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాధికారులకు వినతి పత్రం అందజేశారని అన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చిన విషయాన్ని తెలుసుకున్న డివిజన్ బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ విగ్రహాలను ఏర్పాటును వ్యతిరేకిస్తూనే ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.కార్పొరేటర్ శ్రావణ్ చేస్తున్న అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులుపరుశురాం రెడ్డి, అంజయ్య, మురుగేష్, జీకే హనుమంతరావు, శ్రీనివాస్ గౌడ్, రాము యాదవ్, భాగ్యానంద రావు, అమీనుద్దీన్, జనార్దన్, శ్రీను, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

శామీర్‌పేట, జూన్ 23: హనుమాన్ ఆలయంలో చోరీ జరిగిన ఘనట శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం..మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో అర్చకుడిగా పని చేస్తున్న తమ్మాలి రమేశ్ ఆదివారం రాత్రి ఆలయానికి తాళం వేసి తిరిగి సోమవారం ఆలయంలో పూజలు చేసేందుకు వచ్చాడు. అప్పటికే తాళం పగులగొట్టి ఉండడంతో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారని గుర్తించి పోలీసులకు, గ్రామస్తులకు సమాచారం అందించారు. వెండి చేయి (10 తులాలు), 2 వెండి పాదాలు వెండి కంఠం పట్టి , వెండి వడ్డానం, వెండి తోక,వెండి సామగ్రి, సుమారు 60 తులాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

కట్టమైసమ్మకు జూనియర్ సివిల్ జడ్జి పూజలు

కట్టమైసమ్మను దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి శ్రావణియాదవ్

శామీర్‌పేట, జూన్ 23: మేడ్చల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్ శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయాన్ని సందర్శించారు. పదవీ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా సోమవారం అమ్మవారిని దర్శించుకున్నట్లు సిబ్బంది తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం జడ్జిని ఆలయ కమిటీ సభ్యులు మర్యాపూర్వకంగా ఆశీర్వచనం అందజేశారు.

7న ఎమ్మార్పీఎస్ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలి

ఉప్పల్, జూన్ 23: మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్.ఎఫ్ నూతన గ్రామ కమిటీల నిర్మాణం, ముప్పై యేండ్ల ఉద్యమ ప్రస్థానం, సాధించిన విజయాలు, 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంజి మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ నాయకులు జిల్లా ఇన్‌చార్జితిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ మాట్లాడుతూ జూలై7న ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాల న్నారు. మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా దేవనూరి అజయ్, జనరల్ సెక్రెటరీగా మొద్దు రాజ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా దయానంద్, యాదగిరి , ఆనంద్ , ట్రెజర్ గా జానీ, ఆర్గనైజర్ ఎల్లయ్య బ్రహ్మ వెంకట్, జాయింట్ సెక్రెటరీగా ప్రసాద్ హరి కృష్ణ ఎన్నుకున్నారు.

యువకుడు అదృశ్యం

సాయిరాం (ఫైల్)

పీర్జాదిగూడ జూన్ 23: ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంవనపర్తి జిల్లా పెబ్బేరు మండలానికి చెందిన సాయిరాం(27) పీర్జాదిగూడ బాలాజీనగర్‌లో ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటూ స్థానికంగా చార్టర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు.అయితే గత మార్చి లో తన సొంత ఊరికి వెళ్లి తిరిగి వచ్చి ఇంటిని ఖాళీ చేసి వెళ్ళిపోయాడు. అప్పటినుంచి ఊరికి వెళ్లకపోగా నగరంలో కూడా జాడ తెలియకపోవడంతో ఆచూకీ కోసం స్నేహితుల వద్ద పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేర కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ చోరీ.. పట్టుబడిన పాత నేరస్తుడు

దుండిగల్, జూన్ 23 : హత్య కేసులో శిక్షణ అనుభవిస్తూ పెరోల్‌పై బయటికి వచ్చిన ఓ నిందితుడు వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు పట్టు పడ్డాడు. ఈ ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి పీఎస్ ఆవరణలో సమావేశంలో వెల్లడించారు. డీసీపీ కథనం ప్రకారం.. మెదక్ జిల్లా, శంకరంపేట మండలం, మక్త లక్ష్మాపూర్‌కు చెందిన గొండ్ల రాములు, 2016లో జరిగిన ఓ హత్య కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత నెల 26న బెయిల్‌పై విడుదలై దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేటలోని తన భార్య వద్దకు వచ్చి ఉంటున్నాడు. నేరమే ప్రవృత్తిగా ఎంచుకున్న రాములు ఇటీవల బౌరంపేట్‌లో ఓ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించగా, ఈనెల 22న సాయంత్రం డి.పోచంపల్లిలోని ఇండ్లలో ట్రాక్టర్‌ను దొంగలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. విచారణలో నేరం అంగీకరించడంతో అతడి నుంచి ద్విచక్ర వాహనం, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు తిరిగి సోమవారం జైలుకు పంపించారు. పెరోల్ పై వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడినందున నిందితుడి పెరోల్ రద్దు చేస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు. సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి , సీఐ సతీశ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సతీశ్ పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లోని పలు కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బీరప్పగడ్డలో రేషన్‌షాప్‌ను తనిఖీ చేసున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే 'బండారి'

మల్లాపూర్, జూన్ 23 : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన సర్కిల్ అధికారులతో కలిసి కాప్రా డివిజన్ పరిధిలోని అశోక్‌ఎన్‌క్లేవ్, షిర్డీనగర్‌లలో సీసీరోడ్లు, సాయిఎన్‌క్లేవ్, గౌరీనాథ్‌పురంలో(యూజీడి) పనులు, ఎన్ఆర్ఐ కాలనీలో సీసీ రోడ్డు మంజూరైన అభివృద్ధి పనులను పరిశీంచారు.అనంతరం పలు కాలనీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రేషన్ షాప్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

రామంతాపూర్: చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డలో రేషన్ షాపును సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సన్నబియ్యం సక్రమంగా సరఫరా చేస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. రేషన్‌షాప్‌లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించారు, బియ్యం పంపిణీ సక్రమంగా జరగాలని డీలర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, బంటి గౌడ్, మల్లేష్ , హనుమంతు,నిరంజన్, రామ్‌రెడ్డి , ఐలేష్ యాదవ్, పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డికి పార్కు స్థలాలను కాపాడాలని వినతిపత్రం అందజేస్తున్న స్థానిక నాయకులు.

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 23: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో అధికారులు ముందుండాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 117 వినతులను అధికారులు స్వీకరించారు. ఈ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం ఉండకుడదని, తిరస్కరిస్తే అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలనిన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరి ప్రియ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాలను ప్రభుత్వం రక్షించాలి

పోచారం:పోచారం మున్సిపాలిటీలో పార్కు స్థలాలను ప్రభుత్వం రక్షించాలని స్థానికనాయకులు సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అన్నోజి గూడలోని నంబర్ 44,45,18,19 లోని పార్కు స్థలాల్లో బైనంబర్లు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ వెంకటేశ్ గౌడ్‌లు కమిషనర్ వీరారెడ్డికి, కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిన ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.

ఆలయాల వద్ద వసతులు కల్పించాలి

మల్లాపూర్: కాప్రా సర్కిల్ పరిధిలోని కాలనీల్లో ఉన్న అమ్మవార్ల ఆలయాల వద్ద బోనా ల పండుగ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించాలని సీసీఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి, ప్రతినిధులు ఎస్ఏ రహీం, గగన్‌కుమార్‌లు సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో డీసీ జగన్‌కు వినతి పత్రం ఇచ్చారు.

కాప్రా సర్కిల్ కార్యాలయంలో డీసీ జగన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీసీఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి, ప్రతినిధులు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతాం

గౌతంనగర్ డివిజన్‌లో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

రామంతాపూర్ ,జూన్ 23 : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తెలిపారు. సోమవారం డివిజన్ లో శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ జగన్ మాట్లాడుతూ నాచారంలోని ఇందిరా నగర్‌లో వీధులను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాల ద్వారా చెత్తను, గ్రీన్ వేస్ట్ తొలగించామన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎంటమాలజీ విభాగం ఏఈ రమేష్ ఈఎఫ్ఏ పరమేష్, యుబీడీ సూపర్వైజర్ శ్రీనివాస్,రామ్‌కి సూపర్వైజర్ నవీన్ రెడ్డి, పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో ...

నేరేడ్‌మెట్: గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ సోమవారం డివిజన్‌లోని రాజా శ్రీనివాస్ నగర్ కాలనీ, జ్యోతినగర్ తదితర కాలనీల్లో వర్షాకాలం ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

అందులో భాగంగా స్థానికులతో కలిసి కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. జ్యోతినగర్ నుంచి వచ్చే మురుగునీటి కాలువ పరివాహక ప్రాంతంనుంచి చెత్తా చెదారం మట్టి కుప్పలు ఇసుక ప్లాస్టిక్ తదితర వస్తువులు నాలాలోకి వెళ్లకుండా ముందస్తుగానే సోమవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి.

ప్రకటన

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్), భారతీయ కంపెనీల చట్టం 1913 క్రింద స్థాపించబడిన కంపెనీ **తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ గ్రామం**లోని **సర్వే నెం.54, 55** వద్ద **1049.96** చ.మీటర్లు విస్తీర్ణం ఖాళీ భూమి (సరిహద్దులు: **ఉత్తరం: యజమానుల భూమి, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: యజమానుల భూమి, పడమర: రోడ్**)ని దాని యజమాని మరియు టైటిల్ హోల్డర్స్ శ్రీ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ తండ్రి స్వర్గీయ బొమ్మక్ గోపినాథ్ నుండి 20 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకోవాలని ఉద్దేశిస్తోంది. శ్రీ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ తండ్రి స్వర్గీయ బొమ్మక్ గోపినాథ్ కాకుండా ఎవరేని ఇతర వ్యక్తి లేదా వ్యక్తులకు సదరు ఆస్తికి సంబంధించి ఏదేని హక్కు లేదా క్లెయిం కలిగి ఉన్నచో ఈ రోజు నుండి 7 రోజులలోగా దిగువ చిరునామాలో బిపిసిఎల్‌కు తెలియజేయవలెను.

టెరిటరీ మేనేజర్ (రిటైల్), హైదరాబాద్
భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
హైదరాబాద్ టెరిటరీ ఆఫీస్, పోస్ట్ బ్యాగ్ నెం.4, పిఒ: హెచ్‌సిఎల్,
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రోడ్, చెర్లపల్లి, హైదరాబాద్-500051
తేది: 24-06-2025, ప్రదేశం: హైదరాబాద్

ప్రింట్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన ఉమ్మడి శామీర్‌పేట ప్రింట్ మీడియా కమిటీ పాలకవర్గానికి బాధ్యతలు అప్పగిస్తున్న దృశ్యం.

శామీర్‌పేట, జూన్ 23 : జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ, వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి శామీర్‌పేట్ మండల ప్రింట్ మీడియా కమిటీ నూతన అధ్యక్షులు క్యాతం రవి అన్నారు. సోమవారం తూంకుంటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో దేశం కృష్ణ గౌడ్, వి.నర్సింహారావు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ఉమ్మడి శామీర్‌పేట్ మండల ప్రింట్ మీడియా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ నూతన అధ్యక్షునిగా క్యాతం రవి, ఉపాధ్యక్షులుగా సింగం పవన్ కుమార్, మంచాల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రభాకర్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా బందెల ప్రభాకర్, కోశాధికారిగా గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బూడిర రవిందర్ గౌడ్, విశ్వనాథం, మధుసూదన్ రెడ్డి, కందుల శ్రావణ్ కుమార్, ఎర్ర శ్రీహరి, ముఖ్య సలహా దారులుగా దేశం కృష్ణ గౌడ్, వి.నర్సింహారావు, బండి శ్రీరాములు, ఎస్.వెంకట్ రెడ్డి, బి.శ్రీకాంత్, ఆర్.భూపాల్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన క్యాతం రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నికున్న కమిటీ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్, యాదగిరి(చిన్న), బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వితంతు మూఢాచారాన్ని అరికడదాం

వితంతువులకు సమాన గౌరవం కల్పిద్దామంటూ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ నిహారికగౌడ్, బాలవికాస సంస్థ ప్రతినిధులు

జవహర్‌నగర్, జూన్ 23: వితంతు మూఢాచారాన్ని అరికడదామని, సమాజంలో సమాన గౌరవిద్ధామని మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగులకాలనీలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల వికాస స్వచ్ఛంధ సంస్థ హైదరాబాద్ డివిజన్ డైరెక్టర్ బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కాలనీవాసులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, బాలవికాస హైదరాబాద్ కోఆర్డినేటర్ వినోద్‌రెడ్డి, రమేష్‌చారి, రూతు, రాణి, మంజుల, రవి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చర్లపల్లి, జూన్ 23 : చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం అంబేద్కర్‌నగర్ ఫీడర్ పరిధిలోని చిన్న చర్లపల్లి, చర్చికాలనీ, రాజీవ్‌గృహకల్ప కాలనీ, విద్యమారుతినగర్, అంబేద్కర్‌నగర్, సీల్వర్ ఓక్ విల్లాస్, నేతాజీనగర్, లక్ష్మినగర్ డీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు,అదేవిధంగా 11కేవీ పెద్ద చర్లపల్లి ఫీడర్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, పెద్ద చర్లపల్లి, వెంకట్ రెడ్డినగర్, పుక్కట్‌నగర్, మధుసూదన్‌రెడ్డి కాలనీ, సీల్వర్ ఓక్ విల్లాస్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈబాబురావు పేర్కొన్నారు.

ఉప్పల్: విజయ్‌పురి కాలనీ ఫీడర్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విజయపురి కాలనీ, సాయి బాబా కాలనీ, సాయి రామ్‌నగర్ కాలనీ, న్యూ శాంతినగర్‌లో ,అదేవిధంగా ఆర్డీఏ ఫీడర్‌లో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, ఉప్పల్ మెట్రో స్టేషన్ లేన్, రాజ్యలక్ష్మి థియేటర్ లేన్, సర్వే క్వార్టర్స్‌లో విద్యుత్ ఉండదని ఏఈ కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

జవహర్‌నగర్:11కేవీ మహంకాళీ ఫీడర్‌లో బాలాజీనగర్ ప్రధాన రోడ్డు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ప్రభుత్వ స్కూల్, డ్వాక్రాభవన్, మర్వాడిలైన్, పెద్ద మసీదు, శివాజీనగర్, విఘ్నేశ్వరకాలనీ, మహంకాళీటెంపుల్ రోడ్డు, శ్రీరామ్‌నగర్, జ్యోతికాలనీ, సీపీఐ కాలనీ, లక్ష్మినగర్, వీకేఎన్‌క్లేవ్, కల్యాణ్‌సులోచన ఎన్‌క్లేవ్, లివీస్ ఎన్‌క్లేవ్, భజరంగ్‌నగర్, రావినారాయణరెడ్డి కాలనీ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు , అదేవిధంగా 11కేవీ సాయిబాబా ఫీడర్లో.. బాలాజీనగర్ ప్రధాన రోడ్డు, వీఆర్ఓ ఆఫీస్, మోహన్‌రావుకాలనీ, వెంకటేశ్వరకాలనీ, సిల్వర్‌సీగల్లీ, మార్కెట్‌రోడ్డు, సాయిబాబాటెంపుల్ కామన్‌రోడ్డు, బృందావన్‌కాలనీ, ఆనంద్‌నగర్, శాంతినగర్, గీతాంజలిస్కూల్, వీరభద్రకాలనీ, చంద్రపురికాలనీ, భక్తభాయికాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నమని ఏఈ సాంబశివరావు తెలిపారు.

పోచారం: పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యామ్నం 1గంట వరకు రాజీవ్ గృహ కాలనీ,ఆర్ఎన్ఆర్, మయూ రీ డెవలపర్స్,సాయినగర్,సూర్య నగర్ ప్రాంతాల్లోఅదేవిధంగా మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అన్నోజిగూడ, లక్ష్మీనర్సింహ కాలనీ,ఎల్ఐజీ, జయపు రికాలనీ, సత్యనగర్,సాయినగర్,ఇందిరానగర్ కాలనీ,పాత గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు.

మల్కాజిగిరి: వినాయక్‌నగర్ మినీ ట్యాంక్ బండ్, సఫీల్‌గూడ, దయానంద నగర్, భవాని నగర్ 11 కేవీ విద్యుత్ పీటర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈలు సుమన క్రిస్టియన్, గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మినీ ట్యాంక్ బండ్, బలరాం నగర్, సీతారామ్ నగర్, శారదా నగర్, వాణి నగర్, నరసింహారెడ్డి నగర్, భవానీ నగర్, సాయి నగర్, సంతోష్ నగర్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్, సంజయ్ నగర్, అదేవిధంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక నగర్, ఓల్డ్ సఫిల్‌గూడ, దీన్‌దయాల్ నగర్, సుధా నగర్,సాయిపురి కాలనీ, సత్యనారాయణ కేఫ్, బృందావనం కాలనీ, సంజయ్ నగర్, లేబర్ అడ్డా, పోలీస్ స్టేషన్ బ్యాక్ సైడ్ విద్యుత్ సరఫరా ఉండదు.

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం 11 కేవీ ఎస్‌వీ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉషోదయ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, ఎస్‌వీ నగర్, పీఎంఆర్ ఎన్‌క్లేవ్, ఎస్ఎంహెచ్ ప్లాజా, వెంటాద్రి కాలనీ, మామిళ్ల నారాయణ కాలనీ, ఎస్‌వీఎన్ గార్డెన్స్, బ్రహ్మయ్య కాలనీ, ఈశ్వరపురి కాలనీ, సాయి నివాస్ నగర్,జీపీ కాలనీ, సాయి శుక్ల కాలనీల్లో,అదేవిధంగా 11 కేవీ ఆర్‌జీకే, అహ్మద్‌గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఆర్‌జీకే కాలనీ, హరిదాస్‌పల్లి, సింధువనం కాలనీ, గురుకుల్ స్కూల్‌ల్లో కరెంట్ ఉండదని ఏఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

పేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

నోట్ బుక్స్ పంపిణీ అనంతరం విద్యార్థులతో మాజీ మున్సిపల్ చైర్మన్‌చంద్రారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి, తదితరులు

చర్లపల్లి, జూన్ 23 : పేద విద్యార్థుల సంక్షేమానికి వాసవి మిత్ర మండలి చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్తా పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో డివిజన్ కుషాయిగూడకలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో పుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. అనంతరం వాసవిమిత్ర మండలి ప్రతినిధులు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవిమిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజుగుప్తా, శ్రీనివాస్, తిరుమలేశ్, గంప కృష్ణ, కృష్ణ, నర్సింగ్‌రావు, నగేశ్, శ్రావణ్‌కుమార్, ముత్యాలు, శ్రీనివాస్, సంతోష్, కూర శ్రీనివాస్, మురళి, కృష్ణ, నాగేశ్వర్ రావు, హనుమంత్‌రావు, రామచంద్రా, తారకేశ్వర్, భగవాన్, కైలాసం, సంతోష్, శ్రీనివాస్, జగయ్య, బాలలింగం, జగదీష్, నాగరాజు, హరినాథ్, నవీన్, నాగేందర్, ఆంజనేయులు, శివ, రాధిక, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



చర్లపల్లి: విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్